



గబగబ లోపలికి వస్తూనే, "నెంబర్ వన్ మంచి మంచినీళ్ళు, నెంబర్ టు అంతకన్నా మంచి కాఫీ, నెంబర్ త్రీ చేతిలో పని అవతల పారే°స ను వ్యాకసారి ఇటు రావడం" అన్నారు రావుగారు.

వెనకవచ్చి ప్యూను సుశిక్షితుడయిన సైనికుడి లా ఆయన బ్రీఫ్ కేసు, ఆఫీసు బాక్సు ఏవి ఎక్కడ పెట్టాలో పెట్టే°స వినయంగా నిలబడ్డా డు తరువాతి మాటల కోసం.

"నువ్వెళ్ళు. బండి ఆఫీసులో పెట్టే°స ఇంటికి వెళ్ళిపొమ్మను డ్రైవర్ని !"

"నంబరు ఫోరు-ఆక్సిడెంటు అయింది" అంటూ వచ్చింది నళిని.

అయితే, రావుగారు ఆ మాట పట్టించుకోలేదు. "నాకింకే జీప్‌తో పని లేదు. ఎవ రడిగినా బయటి కి తియ్యొద్దను. ఖాళీగా ఉంటే అందరికీ కావాలని పిస్తుంది. ఎ°స...యు కెన్ గో" అన్నారు రావుగా రు.

అతను కా సేపు తటపటాయించి, నమ స్కారం పెట్టి వెళ్ళిపోయాడు.

"నౌ, శ్రీమతిగారితో ఒక్క క్షణం" అంటూ నళిని నడుం చుట్టు చెయ్యే°స, "ఇటు" అంటూ నవ్వారు రావుగారు.

"నరె వదలండి. నేను చెప్పిన మాటలు వినబడ లేదులాగుంది మీకు. ఈ రోజు ఆక్సిడెం టయింది" అంది మళ్ళా.

ఫక్కున నవ్వాడు రావుగారు. "ఈ రోజు అంటు న్నావు. సిల్లీ-ఈ గంట, ఈ నిముషం, ఈ సెకను అను. అనుక్షణం మన దేశంలో పుట్టేవాళ్ళు పుడు తూనే ఉన్నారు. అయ్యే ఆక్సిడెంట్లు అవుతూనే ఉన్నాయి. ట్రంక్ రోడ్డు మీద వచ్చినవాడిని ఎన్ని ప్రమాదాలు చూసి ఉంటానంటావు? రెండు లారీ లు బోల్తా కొట్టి రోడ్డు పక్కన పడి ఉన్నాయి. ఒక ఎద్దు భయంకరంగా...."

నళిని ముఖంలో బాధ వ్యక్తమయింది. "అది కాదు, మహాశయా, మీ పెద్ద కుమారునికి" అంది.

చటుక్కున ఆమె నడుముని చుట్టి ఉన్న ఆయన చేయి జారిపోయింది. "వ్హాట్, వెంటనేచె ప్పవేం?" అన్నారాయన.

"రాగానే చెబితిని కద! మీరేమో మీ ఆఫీసు జీవు రక్షణ గురించిన ధ్యాసలో అది పట్టించుకోలే దు."

"టు ది పాయింట్-ఎక్కడ, ఎప్పుడు, ఎలా?

"అదుగో మన రోడ్డు కవతల మెయిన్ రోడ్డు లేదూ-అక్కడ. ఈ సాయంత్రం. వీడు వస్తూ స్కూల్ బస్సులోంచి దిగి ఇటు వచ్చాడట: బస్సు అడ్డంగా ఉండటంవల్ల కనబడలే దంటాడు." అంతలో ఆవిడకి కొడుకు వెంట వచ్చినాయన వర్ణించిన దృశ్యం కళ్ళముందు మెదిలినట్లయి దుఃఖం వచ్చేసింది. "పాపం దేముడిలా ఆయన ఇవతలికి లాగి ఉండకపోతే మా పిచ్చినా యన ఏమయిపోయేవాడో?" అంది.

"ఎవరు ఆయన?" కేసు చకచక విని అందు లోని సూక్ష్మాన్ని గ్రహించి సెటిల్ చేయడం ఆయనకి అలవాటు. 'అసలు పాయింట్ క్షణంలో పట్టేయగలను' అన్నది ఆయనమీద ఆయనకు గల నమ్మకం. అది నిజమేనని అంతటా అంద రూ అనడంతో ఆ నమ్మకం దృఢపడింది కూడా.

"వాళ్ళ ఇల్లు ఆ దగ్గరలోనే! ఆయన ఎక్కడో పూజకి వెళ్ళి వస్తున్నాడట."

"సాయంత్రం పూజలేమిటి?"

బోనులో ముద్దాయిని అడిగినట్టు అడుగుతు న్న ప్రశ్నలకి చిరాకేసింది ఆమెకి. అవతల పిల్లవాడు భద్రంగా ఉన్నాడు దేముడి దయవల్ల అన్న ఆలోచన పక్కన పెట్టి, తనేదో నేరం చేసినదానిలా.... "అదేమిటి-నాకు తెలుసునా, నేను చూశానా? ఆయన చెప్పిన మాట అది!"

ఆయనకి వెలుగు రేఖ అగపడిపోతోంది కేసులో! "పిచ్చిదానా! అది కాదే...ప్రతి ప్రాణికి ఆయువుపట్టు ఉంటుంది. అలాగే ప్రతి కేసుకి కూడా మోటివ్ అని ఉంటుంది. అంటే ప్రేరణ! ఇప్పు డీ కేసులో అటువంటి దేమయినా ఉందా! లేక ఐచ్ఛికంగా అంటే తనంతట తానుగా వీడిని రక్షించాడా? అసలు ప్రమాదం అవబోయిందా, లేక అవబోయిందని చెప్పబడుతోందా?"

"నేరకపోయి చెప్పాను. మరెప్పుడూ ఏం జరిగి నా చెప్పను మీరు రిటైరయేదాకా-అప్పుడయినా ఈ ప్రేరణ ధోరణి మారితేనే!" అని లోపలికి పోబోయిం దావిడ.

గభాలున పవిట కోసం చేయి జాస్తే జడ దొరికిం దాయనకి. గిరుక్కున తిప్పితే ఇటు తిరిగి ఆయనవైపు ఒరిగింది నళిని. "చెప్పు" అన్నాడు.

"మన అబ్బాయి అరుణ్‌కి కూడా! ఇవ్వాళ గొప్ప అదృష్టం. క్షణం ఆలస్యమయితే..."

"ఆలస్యమయితే-ఎవరయితే?వీడే ఆల స్యం అయితే అసలు ఆక్సిడెంటు తప్పేది కద! ఆయన అన్నావు ఎవరినో. ఆయన ఆలస్యం ఎందు కవుతాడు?"

తెల్లబోయింది నళిని. అతని ధోరణి ఆమెకి అర్థం కాలేదు. "ఏమిటి మీ రనేది?"

"వీడికేమయినా గాయాలు తగిలాయా?"

"లేదు."

"కరెక్ట్. కొందరు తెలివిగలవా ళ్ళుంటారు. వీళ్ళకి పెద్దవాళ్ళతో పనులుంటాయి. అవి చేయించుకునేందుకు బోలెడు మార్గాలుంటాయి. అందులో ఒకటి ఇంట్లో ఆడవాళ్ళకి దగ్గరవడం. అక్కడి నుంచి అక్కయ్యగారు అంటూ చనువుగా రావడం. వాళ్ళ ద్వారా మగవాడిచేత వాళ్ళ క్కావ లసిన పనులు చేయించుకోవడం!"

"నాకు ఏమీ అర్థం కావడం లేదు మీ మాటలు. అదుగో మీ అబ్బాయి వచ్చాడు. వాడి వెంటున్న ఆయనే వాడిని కాపాడిన ఆయన. నా మాట మీద ఎటూ నమ్మకం చిక్కినట్లు లేదు మీకు. వాడినే అడగండి!"

రావుగారు కొడుకు అరుణ్ వైపు తిరిగాడు. వాడు కదిపితే ఏడిచేలా ఉన్నాడు-తండ్రి ఓదా ర్పు కోసం ఎదురుచూస్తున్నాడు.

"ఎస్, మై బోయ్, ఏమిటీ ఆక్సిడెంటు అంటుంది మమ్మి!" అన్నాడు రావుగారు.

"అవును, డాడీ, క్షణంలో లారీ కింద పడిపోయే వాడినట! ఇదుగో ఈయన...."

"పడిపోయేవాడినట-అంటున్నావు...నీకు తెలి యదా పడేవాడివో, లేదో?"

"లేదు, డాడీ! తెలిస్తే ఎందుకు వస్తాను, డాడీ, అలా! ఇదుగో ఈయన లేరూ, డాడీ, నన్నొక తోపు తో సేశారు. అవతలికి వెళ్ళి పడిపోయాను. దు మ్ము లేపుకుంటు లారీ వెళ్ళిపోయింది. అబ్బ. డాడీ..."

"గట్టిగా దెబ్బలు తగిలాయా?"

"నాకు తగల్లేదు, డాడీ! కాని, ఈయనకి మాత్రం..."

అప్పుడు చూశాడు రావుగారు ఆ వచ్చినాయన వైపు. తెల్లటి పైజామా పొట్టి చేతుల చొక్కా వేసుకుని నిలబడి ఉన్నాడు.

కాసేపు అనుమానంగా చూశాడు రావుగారు ఆయనవంక.

ఆయన కొంచెం ఇబ్బందిగా నవ్వి-"అబ్బాయి వస్తే కాని వీల్లేదంటే వచ్చాను. మరి వస్తానండి. అరుణ్! రేపు వస్తావా-మీ నాన్నగారిని అడిగి మరీ రా" అంటూ వెళ్ళిపోయాడు.

ఆయ నలా వెళ్ళిపోవడం రావుగారికి కొంచెం నిరుత్సాహం కలిగించింది. మన అంచనా ఇంకా నిజం కాలేదు. కొంచెం గడుసువాడయి ఉండాలి. మొదటి పరిచయంలోనే కావలసిన పనో, సహా యమో చెప్పేస్తే అనుమానిస్తారని వెళ్ళిపోయిన ట్లున్నాడు-అనుకున్నా రాయన.

అరుణ్ ఆయన వెళ్ళిపోయిన వైపు చూస్తుండి పోయాడు.

"అదేమిటలా వెళ్ళిపోనిచ్చారేం?" అంది నళిని.

"వెళ్ళిపోనీయక ఏం చేయమంటావు?" అని నవ్వి, "పిచ్చిదానా! అప్పుడే వదలడు. దిగులొద్దు నీకు! వస్తాడు మళ్ళీ. లేకపోతే ఈనాడు పడిన శ్రమంతా దండగ కద!... అవునురా, అరుణ్, ఎక్కడికి రమ్మంటాడు నిన్ను?" అన్నాడు.


"వాళ్ళ తాలిం ఖానాకి, డాడీ, అక్కడ నాకు దండాలు, బస్కీలు, నేర్పుతారట, డాడీ! ఈయ నే అక్కడ ఉండేది! 'బలంగా ఉండాలి. ఇలా ఉంటే ఎలా' అన్నారు నన్ను. వెళ్ళనా, డాడీ?"

"చెబుతా, లోపలికి పో. ఎస్, డార్లింగ్!"

"అదేం పిలుపు?"

"పోనీ, ప్రియా అననా? కోపం మీద ఉన్నట్లున్నా వు. నా జడ్జిమెంటుకి వదిలెయ్ అన్నీను. ప్రతిదీ నమ్మబోకు. ఇక ఈ విషయం మర్చిపో."

ఆవిడ మరిచిపోలేదు గాని, రావుగారు మాత్రం మరిచిపోయారు-ఒక బిజీ మాన్‌కి జీవితంలో చాలా సంఘటనలు జరుగుతుంటాయి. అవన్ని గుర్తుం చుకోవడం గుమాస్తా లక్షణం. ఉపయోగపడేవి మాత్రమే గుర్తుంచుకోవడం ఆఫీసరు లక్షణం-అ న్నది ఆయన స్లోగన్. బంధువుల్లో కూడా తన స్టేటస్‌ని పెంచే బంధువర్గమే ఆయనకి గురు ంటుంది. వీళ్ళు వచ్చినప్పుడు వాళ్ళ పిల్లల పేర్లతో సహా చెప్పి, వాళ్ళ క్షేమం అడగడం ఆయన ప్రత్యేకత! వాళ్ళు ఆశ్చర్యపడితే ఆయనకి



ఆనందం! 'బంధువుల సర్కిల్‌లో వాళ్ళ స్టేటస్ నేను పెంచుతున్నాను- 'ఫలానా రావుగారు మావాడు' అని వాళ్ళు చెప్పుకుని గర్వపడేలా! అలాగే నేను గర్వపడే వాళ్ళే నాకు అవసరం! లోక రీతి అంతే, నళినీ' అంటా రాయన.

నళినికి అర్థం కాని విని. అన్నిటినీ అదే దృష్టితో చూస్తే ఎలా? అన్నది ఆవిడ దిగులు.

ఒకరోజు ఉదయమే రావుగారిని లేపింది నళిని. "మీ ఆఫీసులో గిరిగారు లేరూ—ఆయన పోయారుట ఆసుపత్రిలో. ఎవరో వచ్చారు."

చిరాకేసింది రావుగారికి. సెంటిమెంట్స్ అన్నవి ఎంతవరకూ ఉండాలో అంతవరకే ఉండాలి. వాళ్ళ స్థాయి వాళ్ళని నిద్రలేపి తోడు తీసుకుపోవాలి గాని, తనని డిస్టర్బ్ చేయడం-

బయటికొస్తూనే ఆయన క్కనబడింది నమ్మేల స్పెషలిస్ట్ సూర్యారావు! అతను క్షణాల మీద జనాన్ని పోగుచేసి నిరసనలు, నమ్మెలు నిర్వహించడంలో దిట్ట. అది రావుగారికి తెలును. అందువల్లనే వినుగుని సాధ్యమయినంత దిగమింగుకుని, "గిరి పోయాడూ?" అన్నారు.

"అవున్సార్ పావం, ఆసుపత్రిలో! చాలాకాలంగా తీసుకుంటున్నాడు. ఈ ఉదయమే పోయాడు. వాళ్ళ ఫామిలీ అంతా అక్కడనే ఉన్నారు. ఇంటికి చేర్చాలి. మన వెహికల్-మీరు ఎస్ అంటే తీసుకు వెడతాం."

క్షణంలో నగం చర్రున కోపం వచ్చింది ఆయనకి. అంతలోనే నర్దుకుని, "అలాగే!" అన్నారు.

"వస్తామండి. వాళ్ళ ఇల్లు..." అంటూ ఆ పోయిన గిరిగారి అడ్రను చెప్పి వెళ్ళిపోయాడతను.

"రా స్కెల్స్. వెధవ ప్రొటొకల్! ఇప్పుడు వెళ్ళి ఆ శవాన్ని చూడకపోతే వెంటనే ఆఫీసులో అ దో పెద్ద తప్పులా మాట్లాడతారు. పోనీ వెడదామంటే ఆ జీప్ కాస్తా వాళ్ళే పట్టుకు పోయా రాయె" అన్నారు ఆయన నళినితో.

"పాపం గిరిగారి భార్యే మొన్న నన్ను పేరంటానికి పిలిచింది. నేనూ వస్తానండి."

"వద్దువు గాని...వద్దువు గాని! నడిచిపోదామా?" అన్నా రాయన హేళనగా.

"అదేమిటండీ-నిక్షేపంలా మన స్కూటరుండగా!"

కంపెనీ వారు జీప్, కారూ కొన్నాక ఆయన తన తోటి ఆఫీసర్ల లాగానే వాటికి అలవాటు పడిపోయారు.

"నాట్ నౌ! స్కూటర్ అంటే నేను ముందు సరయిన కండిషన్‌లో ఉండాలి గదా! కారయితే డ్రయివ రుంటాడు. అది సరే నువ్వెందుకు వాళ్ళ కొంపలకి?"

"ఛ।।। అవేం మాటలండి? మొన్న పేరంటానికికూడా వెళ్ళొచ్చాక ఇప్పు డెళ్ళకపోతే మనసు ఆగుతుందటండీ!"

"ఆ కార్యక్రమం వేరు. ఈనాటిది వేరు. సరే నీ ఇష్టం!"

అక్కడికి చేరేసరికి అప్పటికే ఆఫీసు వారితో నిండిపోయింది ఆ ప్రదేశం అంతా. వాళ్ళంతా రావుగారి చుట్టు చేరిపోయి అతను ఎలా పోయిందీ-వగైరా వివరాలు పోటీపడి చెప్పసాగారు. వింటూ చుట్టూ కలయచూశారు రావుగారు. అందరి కళ్ళూ తనవైపే ఉండటం ఆయనకి ఆనందం కలగజేసింది. ఆడవాళ్ళవైపు వెళ్ళిన నళినిని కూడా ఎంతో గౌరవంగా చూస్తున్నారు. సాక్షాత్తు దేముడు దిగి వచ్చినట్లున్నాయి వాళ్ళ చూపులు, ప్రవర్తనాను. 'సో...రావడం మంచిపనే చేశానన్న మాట' అనుకున్నా రాయన.

అంతలో ఆయన చూపులు ఒకతని మీద నిలిచాయి. తెల్లని పైజామా లాల్చీ-అదే డ్రస్సు. అదే మనిషి!

తన రాకవలన కలిగిన సందడిని పట్టించుకోకుండా భౌతిక కాయానికి అంతిమయాత్రకి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాడు!

"వీళ్ళకి బంధువా?" అడిగారు రావుగారు తన పక్కనే వినయంగా నిలబడి ఉన్న ప్యూనుకి అతణ్ణి చూపిస్తూ.

"కాద్సర్! ఎవరో. ఇప్పుడు గిరిగార్ని తీసుకుపోవాలి గదా!" అన్నా డతను.

ఒక్కసారి అతను తలెత్తి ఆయన వంక గురింపుగా చూసి మళ్ళీ తన పనిలో నిమగ్నుడై పోయాడు.

రావుగారికి కొంచెం చిరాకేసింది, 'ఎప్పుడో బయట పడతాడు-అంతవరకు పెద్ద పోజు!' అనుకున్నా రాయన.

కా సేపు నిలవబడేసరికి ఇంక తన చుట్టు జనం పలచపడటం గమనించా రాయన. వెంటనే పక్కనున్న ప్యూనుతో, "అమ్మగారిని రమ్మను, వెళ్దాలిక" అన్నారు.

అతని వెళ్ళి కా సేపటికి తిరిగి వచ్చి, "అమ్మగారు తరవాత వస్తారుట, సార్! మిమ్మల్ని మధ్యాహ్నం భోజనానికి రమ్మన్నారు ఇంటికి" అన్నాడు.

"అదేమిటి వీల్లేదు. వెంటనే రమ్మను" అన్నా రాయన విసుగ్గా.

ఆయనకు కాస్త దూరంలో నళిని అతని దగ్గరకు వెళ్ళి నమస్కారం పెడుతుండగా కనబడింది.

"అడ్డమైన వాళ్ళకి ఆ దణ్ణా లేమిటి?" అన్నా రాయన దారిలో భార్యతో.

"అదేమిటండి...మనబ్బాయిని రక్షించి నాయన! ఋణపడి లేమూ ఆయనకి? ఇంటికి వస్తే కాఫీ అయినా ఇవ్వకపోగా, మంచిగా అన్నా మాట్లాడకపోతిరి మీరు" అంది నిష్ఠూరంగా నళిని.

"నళినీ! నాకు నీకున్న అనుభవం ఎక్కువేనని ఒప్పుకుంటావా, లేదా? నాకు వదిలెయ్. మళ్ళీ వస్తాడు లే. -మనుమల్ని పుస్తకంలా చదవగలను తెలుసా?"

ఆయన అన్నట్లే ఆ మర్నాడే వచ్చా డతను ఇంటికి-రావుగారు పేపరు చదువుకుంటుండగా. అతణ్ణి గేటు దగ్గర చూడగానే గబగబ లోపలికి వెళ్ళి, "చూడు, నళినీ! నీ పుత్రుడి ప్రాణదాత అడుగో, గేటులో. చూస్తూ ఉండు. ఏమడగ బోతున్నాడో-మనస్తత్వ శాస్త్రం, మాడమ్!" అని బయటికి వచ్చా రాయన.

"నమస్కారం, సార్!" అన్నా డతను.

"ఎస్...ఎస్. పనేమిటి?" అడిగారు రావుగారు.

"ఆసుపత్రిలో ఒక పేషంటు పోయాడండి. పావం కటిక బీదవాడు. పెళ్ళాం, చిన్నపిల్ల ఉన్నా రతనికి. ఆ భార్య చిన్నది. వాళ్ళ ఊరు చేరుస్తే అక్కడ ఆ అమ్మాయి పుట్టింటివారు ఆదుకుంటారుట! మీరు ఇటువంటి విషయాలలో సానుభూతి చూపిస్తున్నారని..." అంటూ నవ్వి, "ఇందులో కంపల్షన్ ఏమీ లేదండి. మీ కిష్టం ఉంటేనే!" అన్నాడు.

రావుగారికి క్షణం పాటు నిరుత్సాహం కలిగింది. అంతలోనే కోపం వచ్చింది. నిన్న కంపెనీలో పర్కర్ పోయాడు అని వెడితే ఏ శవానికయినా సాయం చేస్తాననుకున్నాడు.

"బలవంతం లేదు, సార్, మీ ఇష్టం" అంటూనే వెనక్కి ఒక్కడుగు వేశా డతను.

అహం అడ్డు వచ్చింది ఆయనకి, "ఎంత ఆశిస్తున్నారు నా నుంచి" అన్నా డాయన.

"నలుగురిని నాలుగు పాతికలు అడుగుదామని బయలుదేరాను."

మీరు మాట్లాడకుండా ఇచ్చారు రావుగారు.


తెల్లబోయి నిలబడి ఉన్న భర్తని, "మీ లెక్క తప్పుతోంది గదూ" అనడిగింది నళిని.


"నో, మాడమ్!" అని నవ్వి, "ఈ శవాలు కూడా వ్యాపారమే నేమో" అన్నా రాయన.

"ఆయనంటే కోపం పెరుగుతోంది మీకు... మిమ్మల్ని సాయం అడగలేదనేగా!"

ఆయన మాట్లాడలేదు, ఆయన ఇగో దెబ్బతినే మాట అది అవడం వల్ల!

** ** **



హైదరాబాదులో కాన్ఫరెన్స్ ఉంటే కారులో బయలుదేరారు రావుగారు-కంపెనీ మానేజింగ్ డైరెక్టర్‌తో కలిసి. ఎమ్.డి.తో ఏకాంతంగా ఉండే ప్రయాణం అంటే రావుగారి కెంతో ఇష్టం...తనకి ప్రాముఖ్యత పెరిగినట్లే గదా!

ఎమ్.డి.గారు ఏదేదో మాట్లాడుతుంటే వినయంగా ఊ కొడుతూ 'ఎస్సార్', 'ఎస్సార్' అంటున్నారు రావుగారు. 'కంపెనీని పెంచబోతున్నారు. అటువంటి సంస్థలో తన భవిష్యత్తు బంగారమే మరి-ఎమ్.డి.తలచుకుంటే!' అదీ ఆయన ఆలోచన.

"ఖాన్! కారు ఒక్కసారి ఆపు" అన్నారు ఎమ్.డి.

"ఏమయింది, సార్!" అడిగారు రావుగారు.

ఖాన్ జాగ్రత్తగా ట్రాఫిక్‌ని తప్పించి పార్క్ చేశాడు.

"ఇక్కడే రామకృష్ణ మిషన్ ఉంది. అక్కడొక వనుంది, చూద్దువుగాని రా" అంటూనే లోపలికి దారి తీశాడాయన.

"ఇక్కడొక ఫోటో ఉందని మా డాక్టర్ చెప్పారు. ఎక్కడా అని. ఓ...ఇదుగో ఇక్కడుంది అద్దాలవెనక" అని దాని వంకనే చూస్తూ, "బ్యూటీఫుల్" అంటున్న ఎమ్.డి.ని అనుసరించి ఆ ఫోటో చూశాడు రావుగారు.

అతికురూపి అయిన ఒక వ్యక్తికి ఎవరో నోటిలో అన్నం పెడుతున్నారు. కురూపిగా ఉన్న ఆ వ్యక్తి ఎంత భయంకరంగా ఉన్నాడంటే చూడగానే చూపు తిప్పేసుకున్నారు రావుగారు. అందులో బ్యూటీఫుల్ ఏమిటో అర్థం కాలేదాయనకి.

మళ్ళీ చూశాడు దానివంక. అప్పుడు అన్నం పెడుతున్న వ్యక్తి కనబడ్డాడాయనకి. ఆ వ్యక్తి తనకు పరిచయమయిన అతను! ఆశ్చర్యపోయాడు రావుగారు. అతనిలో ఏ మాత్రం అసహ్యత లేకపోగా- ఎంతో ఏకాగ్రతతో, ప్రేమతో పెడుతున్నాడు ఆ ముష్టి అతనికి!

"చూడు, రావ్, అదీ మానవ సేవ అంటే. చూడు-అంత అసహ్యమయిన వ్యక్తికి ఎంత ఆప్యాయతతో పెడుతున్నాడో! రియల్ పూర్ ఫీడింగ్ ఇదే! హాట్సాఫ్ టు దట్ జంటిల్ మాన్!" అన్నారు ఎమ్.డి.

"నేనాయన్ని ఎరుగుదును, సార్!" అన్నారు రావుగారు.

"అదృష్టవంతుడివి. నాకూ బాగా తెలును. ఎక్కడ ఎవరికి నిజమయిన అవసరం వచ్చిందని తెలిసినా అతనక్కడికి వెళ్ళిపోతాడు. ఐ లైక్ హిమ్!"

రావుగారి కిదంతా ఆశ్చర్యంగా ఉంది. "ఎలా తెలుస్సార్ మీకు?" అనడిగాడు.

"నా అదృష్టం కొద్దీ! ప్రతిఫలంకాని, పబ్లిసిటీ కాని కోరకుండా సాటి మనిషికి సాయంచేసే వారెందరుంటారంటావు ఆ రోజుల్లో? ఆ కొద్దిమందిలో ఈయన ఒకరు. మనకు తెలిసిన ఒకే ఒక్కడు. ఎవరయినా పోయారంటే వాళ్ళకేమయినా సాయం కావాలేమోనని అక్కడికి వెళ్ళిపోతాడు. దిక్కులేని వారెవరయినా వస్తే తనకి తోచినది ఇచ్చి, మంచి మనసున్న వారిని అడిగి వాళ్ళకిప్పిస్తాడు... బాంకులో ఉద్యోగం చేస్తాడు."

రావుగారికి కొత్త వెలుగు కనబడినట్లయింది.

తిరిగి ఇంటికి వస్తూనే-" నళినీ! మనబ్బాయిని రక్షించాడన్నావే—ఆయన ఇల్లు ఎక్కడా?" అనడిగాడు.


"ఏం?" అనడిగింది ఆవిడ అనుమానంగా.

"ఋణ విముక్తుడిని అవుదామని!"

ఆవిడ ఆశ్చర్యపడుతూనే అతని ఇల్లుగుర్తులు చెప్పి, పేరు కృష్ణమూర్తి అని చెప్పింది.

గుర్తుల ప్రకారం వెళ్ళారు రావుగారు. చిన్న డాబా, దాని ముందు అందమయిన గార్డెన్-ఎంతో అందంగా, పర్ణశాలలా ఉందా ఇల్లు. లోపల హాలులో కింద కూర్చుని ఉన్నాడు అతను.

ఎదురుగా నిలబడి, "కృష్ణమూర్తిగారు!" అన్నాడు రావుగారు.




ఆయనని చూస్తూనే -"రండి,సార్!" అంటూ లేచి నిలబడ్డాడు అతను.

"మిమ్మల్ని గురించి చాలా పొరబడ్డాను, కృష్ణమూర్తిగారు! అయామ్ సారి! ఇప్పటికి అర్థం అయింది మీరెటువంటివారో!"

"అదేమిటి సార్, నేనెటువంటి వాడినో నాకే తెలియదు సరిగా, మీ కెలా తెలిసిందో కాని" అని నవ్వాడాయన.

"మా అబ్బాయిని ప్రమాదం నుంచి మీరు రక్షించారు. అందుకు మీకు నేను చాలా ఋణపడి ఉన్నాను" అన్నారు రావుగారు.

"దానిదేముందండి. బ్రతికే యోగం ఉంటే మనం కాకపోతే మరొకరు రక్షిస్తారు. నా కంటబడింది కనుక నేను నా కర్తవ్యం చేశాను. ఇందులో ఋణం ఏముంది, సార్? మీరు చేయరూ అలా ఒక కుర్రాడికి ప్రమాదం జరగబోతుంటే?"

"ఎనీ హౌ, మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదు."

" నా ఋణం అనకండి. ఈ అప్పుల గొడవలో పడితే ఇంక బయట పడలేం" అని నవ్వాడతను.

అప్పుడు గమనించారు రావుగారు-అతనికి గడ్డం మాసి ఉన్నట్లు, మనిషి నీరసించి ఉన్నట్లు! "అలా ఉన్నారేమిటి...జ్వరమా?" అనడిగారు సానుభూతిగా.

"అవునండి."

"అయ్యోపాపం. మందేమయినా వేసుకున్నారా?"

"దానిదేముంది లెండి. అదేపోతుంది. అయితే ఈ జ్వరం వలన ఇవ్వాళ ఒక పని ఆగిపోయింది అదే దిగులు నాకు."

"ఏమిటో చెప్పండి. నేను చేయగలిగితే చేస్తాను. ఆ విధంగా నయినా ఋణం..."

"అదుగో ఋణం అనకండి. ఋణం లేకపోతే చేయరా ఏమిటి?"

"సారి! చెప్పండి—ఏదయినా చేస్తాను."

కాసేపు రావుగారి వంక చూసి అన్నాడతను. "మీ బ్లడ్ గ్రూపు ఏమిటి?"

" బి."

"గుడ్‌నెస్! వాళ్ళ అదృష్టం...కాని, మీకు అలవాటు ఉందో-లేదో మరి?" అనుమానంగా అన్నాడు.

"ఏమిటది?"

"డెలివరి కేసండి. ఆ అమ్మాయిదీ 'బి' గ్రూపు. ఆసుపత్రి వాళ్ళు ఆ గ్రూపు అత్యవసరం అనుకున్నప్పుడు నాపేరు చెబుతారు. కాని, నా కివేళ జ్వరం. కొద్దిగా బి.పి. కూడా ఉంది. దాంతో నా బ్లడ్ తీయమన్నారు. పాపం ఆ అమ్మాయికి రక్తం చాలా అవసరం! కొనాలన్నా దొరకలేదు.

మా వాళ్ళెవరూ తగలలేదీ రోజు...వాళ్ళ చేత ఇప్పించుదామంటే!"

"నే నిస్తాను" అన్నారు రావుగారు

"మీరు?"

"అవును, మూర్తిగారు! ఈ అవకాశం నాకివ్వండి. మీతో పరిచయం అయినాకయినా నన్ను మారనీయండి. ఆసుపత్రికి వెడుతున్నాను... పేషంట్ పేరు చెప్పండి."

పేరు కనుక్కుని బయటికి వచ్చి ఆసుపత్రికేసి నడిచాడాయన. ఇప్పుడు ఆయన మనసు తేలికగా, హుషారుగా ఉంది. ●